BHARATH SAMACHAR DIGITAL

14, నవంబర్ 2025, శుక్రవారం భారత్ సమాచార్

కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు



భారత్ సమాచార్, సిద్దిపేట జిల్లా: హుస్నాబాద్ లో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రిగా ఉన్న హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపులో ఎంతో కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. జూబ్లీహిల్స్ లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని విశ్వసించి అక్కడ ఉన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజల మన్ననలు పొందుతుందనడానికి ఇదొక నిదర్శనమన్నారు.

© 2025 Bharath Samachar